క్లుప్తంగా

న్యూట్రిషన్ కిట్లు అందజేత



విద్యార్థినులకు కిట్లు అందిస్తున్న డాక్టర్

రామాయంపేట(మెదక్): ఆయుష్ డిపార్ట్‌మెంట్ వారు శనివారం స్థానిక కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ అబ్దుల్ సయిద్, మున్సిపాలిటీ కౌన్సిలర్ సుందర్‌సింగ్, పాఠశాల ప్రత్యేక అధికారిణి సునీత, ఆయుష్ ఫార్మాసిస్ట్ మానసవీణ, ఆశవర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నర్సాపూర్ రూరల్: గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై మండలంలోని నారాయణపూర్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా మహిళా శక్తి కేంద్రం కోఆర్డినేటర్ కవిత ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు. బాలికలు ప్రమాదంలో ఉన్నప్పుడు హెల్ప్ లైన్ నెంబర్ 1098 ఫోన్ చేసి రక్షణ పొందాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్ జాదవ్, అంగన్‌వాడీ టీచర్ సద్గుణ, పాఠశాల చైర్మన్ అనిత తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా

శివ్వంపేట(నర్సాపూర్): ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందిస్తున్న సహాయం సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా అన్నారు. శనివారం మండలంలోని దొంతి గ్రామానికి చెందిన పలువురుకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం పలువురికి ఖర్చుల కోసం రూ.5 చొప్పున నగదు అందజేశారు. కార్యక్రమంలో మగ్దుంపూర్ సర్పంచ్ అశోక్, బీఆర్‌ఎస్ నాయకులు పిట్ల సత్యనారాయణ, శ్రీకాంత్ రెడ్డి, షఫీ, కృష్ణ, గిరి తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం విద్యుత్ సరఫరా ఉండదని ట్రాన్స్ కో ఏఈ దుర్గప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. చెండి, గోమారం, సికింద్లాపూర్, శభాష్‌పల్లి, దంతన్‌పల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని వ్యవసాయ బోరుబావులకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు. సబ్‌స్టేషన్ల మరమ్మతుల్లో భాగంగా విద్యుత్ అంతరాయాన్ని ప్రజలు గమనించాలని సూచించారు.

వైభవంగా ఎల్లమ్మ బోనాలు



బోనాల ఊరేగింపులో భక్తులు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో రేణుకా మాత దేవాలయం వార్షికోత్సవ వేడుకలు శనివారం బోనాల ఊరేగింపుతో ముగిశాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి బోనాలను ఊరేగించి సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి బోనం ఎత్తి అమ్మవారికి సమర్పించారు. ఎంపీపీ, జెడ్పీటీసీ మంజుల, మేఘమాల, సర్పంచ్ మాధవి, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు, పశుపతి, విశ్వపతి, తదితరులు ఉన్నారు.

మోదీ దిష్టిబొమ్మ దహనం

చిన్నశంకరంపేట(మెదక్): కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఎంపీపీ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీలు శివకుమార్, ప్రసాద్‌గౌడ్, ఓయూ జేఏసీ నాయకుడు మోహన్‌నాయక్, నాయకులు ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో మాజీ సర్పంచ్ మృతి

మెదక్ రూరల్: హవేళిఘనాపూర్ మండలంలోని బ్యాతోల్ గ్రామంలో వ్యవసాయ పొలంలో స్టాటర్ బాక్స్ మరమ్మతులు చేస్తుండగా, విద్యుత్ షాక్‌కు గురై బ్యాతోల్ మాజీ సర్పంచ్ ఆశ కిష్టయ్య(56) మృతి చెందాడు.

నీటి సమస్యను పరిష్కరించాలి

మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశంలో కౌన్సిలర్లు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, పక్కన కమిషనర్, కౌన్సిలర్లు

నర్సాపూర్: పట్టణంలోని పలు వార్డుల్లో తాగునీటి సమస్య ఉందని నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. శనివారం మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ అధ్యక్షతన శనివారం మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. పలు వార్డుల్లో మిషన్ భగీరథ పథకం పైప్‌లైన్ ఉన్నా నల్లాల ద్వారా నీటి సరఫరా అధ్వానంగా ఉందని ఆరోపించారు. సక్రమంగా నీటి సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని భగీరథ ఏఈ లక్ష్మీప్రసాద్‌కు సూచించారు. కౌన్సిలర్లు లత, సిద్దిఖా, యాదగిరి, సురేష్ తదితరులు మాట్లాడుతూ.. తమ వార్డుల్లో నీటి సరఫరా సరిగా లేనందున ప్రజలు నీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని, చర్యలు తీసుకోవాలని కోరారు. కౌన్సిలర్లు యాదగిరి, సురేష్ మాట్లాడుతూ.. నాల్గవ వార్డును ఆనుకొని ఉన్న శ్మశాన వాటికలో కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారని, నీటి వసతి కల్పించడంతో పాటు కనీస వసతులు కల్పించాలని కమిషనర్ వెంకట్‌గోపాల్‌ను కోరారు. కౌన్సిలర్లు రాజేందర్,యాదగిరి, బుచ్చేష్‌యాదవ్ తదితరులు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అయ్యాక పన్నులు పెంచారే తప్ప తమకు చేసిందేమి లేదని ప్రజలు భావిస్తున్నారన్నారు. అధిక పన్నులు వసూలు చేస్తున్నా.. ప్రజలకు ఆశించిన స్థాయిలో సేవలందడం లేదని పలువురు కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా మున్సిపాలిటీలో ఎక్కువ మంది సిబ్బందిని నియమించి వేతనాల కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తన వార్డులో మూడు నెలలుగా వీధి లైట్లు పెట్టాలని కోరినా అమర్చడం లేదని కౌన్సిలర్ రాంచందర్ ఆవేదన వ్యక్తం చేయగా, త్వరలోనే పెట్టిస్తానని కమిషనర్ చెప్పారు. కంటి వెలుగు పథకంలో నామమాత్రం నాణ్యత ఉన్న కళ్ల అద్దాలు ప్రజలకు అందజేస్తున్నారని, కాంట్రాక్టర్‌కు మేలు చేసేందుకే కంటి వెలుగు కొనసాగిస్తున్నారని మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ ఆరోపించారు. నాణ్యమైనవి అవసరమైన వారికి అందేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఫౌజియాను కోరారు. ఆమె స్పందిస్తూ.. తమ ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తామని ఆమె చెప్పారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వాహనాల పార్కింగ్ వసతి ఏర్పాటు చేస్తే రోడ్డుపై పార్కింగ్ సమస్య తగ్గుతుందని చైర్మన్ సూచించారు. ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ గంగమని మాట్లాడుతూ.. తమ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమోద్దీన్, పలువురు మహిళా కౌన్సిలర్లు లత, లలిత, సునీత, సరిత, సిద్దిఖా, లక్ష్మి తదితరులు తమ వార్డుల్లోని పలు సమస్యలను సమావేశంలో చర్చించి, వాటిని పరిష్కరించాలని కోరారు.

అభివృద్ధికి పురస్కారం

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



అవార్డు గ్రహీతలతో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): పల్లెప్రగతి పనులతో పాటు గ్రామాల్లో జరిగిన పలు అభివృద్ధి పనులతోనే గ్రామ పంచాయతీలకు ఉత్తమ అవార్డులు లభించాయని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం చిలప్‌చెడ్ రైతువేదిక భవనంలో మండలంలో ఎంపికైన ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులను, ప్రశంసపత్రాలను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సర్పంచ్‌లకు, కార్యదర్శులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వినోదరెడ్డి, వైస్ ఎంపీపీ విశ్వంభర, మండల కో ఆప్షన్ సభ్యుడు షఫీ, పీఏసీఎస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీడీఓ శశిప్రభ, ఎంపీఓ కృష్ణమోహన్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి నార్సింగిలో కాంగ్రెస్ పాదయాత్ర



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

రామాయంపేట(మెదక్): ప్రభుత్వ వైఫల్యాలపై ఈనెల 27 నుంచి నార్సింగి మండలంలో పాదయాత్ర చేపట్టనున్నట్లు కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు గోవర్దన్, ఎంపీటీసీ గొండస్వామి, ఉపసర్పంచ్ కేశవులు, జిల్లా నాయకులు యాదగిరి, ఆకుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి శనివారం నార్సింగిలో విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో పార్టీ నాయకులు రవీందర్, కుర్షిత్, కిషన్, సుధాకర్, శంకర్‌నాయక్, వినోద్, ప్రవీణ్‌రెడ్డి, అరవింద్ పాల్గొన్నారు.

కనులపండువగా కృష్ణస్వామి ఆశ్రమ వార్షికోత్సవం



శివలింగానికి అభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని ఎనగండ్ల గ్రామంలోని కృష్ణానంద సరస్వతీస్వామి వారి ఆశ్రమ వార్షికోత్సవాలు శనివారం కనులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతీస్వామి పూజలు ప్రారంభించారు. ఆశ్రమ ఆవరణలోని శివాలయంలోని శివలింగానికి భక్తులు అభిషేకం నిర్వహించారు. సర్పంచ్ వీరారెడ్డి, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, మండలాధ్యక్షుడు గౌరీశంకర్‌గుప్తా పాల్గొన్నారు.

ముగిసిన వేంకటేశ్వర స్వామి జాతర



వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న డీఆర్‌డీఓ శ్రీనివాస్

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలోని శ్రీరాయగిరి వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం తెల్లవారుజామున స్వామివారికి రథం భక్తులు రథం ఊరేగించి, మొక్కులు తీర్చుకున్నారు. రాయగిరి వేంకటేశ్వరాస్వామిని జిల్లా డీఆర్‌డీఓ శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు డీఆర్‌డీఓను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధిహామీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చాకరిమెట్ల ఆంజనేయస్వామికి పూజలు



శివ్వంపేట(నర్సాపూర్): స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

శివ్వంపేట(నర్సాపూర్): చాకరిమెట్లలో నూతనంగా ప్రతిష్ఠించిన సీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం శ్రీరామతారక మూలమంత్ర హోమం నిర్వహించారు. వేద పండితుడు శాస్త్రుల వామన శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ, ఈఓ శ్రీనివాస్ తెలిపారు. శ్రీ సహకార ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం భక్తజన సందడి నెలకొంది. ప్రధాన అర్చకులు దేవాదత్తశర్మ, ప్రభుశర్మ, దేవిశ్రీ, శ్రీవాత్సవ్‌శర్మ, సిబ్బంది ఉన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని రంగాయపల్లిలో హనుమాన్ మాలాదారుల ఆధ్వర్యంలో హనుమాన్ మండల పూజను శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద శనివారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ పురోహితులు రాజేశ్వరశర్మ ఆంజనేయస్వామికి చందన అలంకరణ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ చిన్నంరెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ దుర్గారెడ్డి, పుండరీకంగౌడ్, మల్లేశం పాల్గొన్నారు.

జనచైతన్య యాత్రకు ఘన స్వాగతం



జిల్లాలో ప్రవేశించిన జన చైతన్యయాత్ర

రామాయంపేట(మెదక్): సీపీఎం చేపట్టిన జన చైతన్య యాత్ర శనివారం మెదక్ జిల్లాలో ప్రవేశించగా, పార్టీ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. కామారెడ్డి జిల్లా నుంచి ఈయాత్ర జిల్లాలో ప్రవేశించగా, జిల్లా సరిహద్దులో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా బైక్‌ర్యాలీతో యాత్ర రామాయంపేట పట్టణానికి చేరుకుంది. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, పార్టీ ఇతర రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాములు, సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్రాములు, రమ, జిల్లా కార్యదర్శి మల్లేశ్, నాయకులు పాల్గొన్నారు.

నర్సాపూర్ రూరల్: మెదక్ జిల్లా నుంచి నర్సాపూర్ మీదుగా సంగారెడ్డి జిల్లాకు వెళ్తున్న సీపీఎం జన చైతన్య యాత్రకు శనివారం నర్సాపూర్‌లో ఘన స్వాగతం పలికారు. సీపీఎం జన చైతన్యయాత్ర బృందం సభ్యులు జాన్ వెస్లీ, సాగర్, రమణ, రాము, జిల్లా కార్యదర్శి మల్లేశం, నరసమ్మ, మహేందర్ రెడ్డి, నాగరాజు, బాలమణి, సర్దార్, బాగయ్యలకు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. నర్సాపూర్ ఎంపీపీ వెంకట నర్సింగరావు, పెద్ద చింతకుంట సర్పంచ్ శివకుమార్, నాయకులు తుంకి మాజీ సర్పంచ్ సాయగౌడ్, అమర్ సింగ్, భిక్షపతిగౌడ్, మురళి గౌడ్, బీఎస్పీ నాయకుడు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి**

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రం మాసాయిపేటలో ఆదివారం బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు, మాసాయిపేట సర్పంచ్ మధుసూధన్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమ్మేళనానికి జిల్లా ఇన్‌చార్జ్ మల్లేశం, జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హాజరుకానున్నట్లు వెల్లడించారు. బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

బర్మాస్వామి హుండీ లెక్కింపు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పిల్లుట్ల గ్రామంలో కొలువైన బర్మాస్వామి ఆలయం హుండీని శనివారం లెక్కించారు. రూ.1.10 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. సర్పంచ్ రవి, ఆలయ కమిటీ చైర్మన్ రాఘవరెడ్డి, నాయకులు రామాగౌడ్, సుదర్శన్, అంజాగౌడ్, శివకుమార్, కిష్టయ్య ఉన్నారు.

◆ **పరీక్ష సామగ్రి అందజేత**

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని కొంగోడు గ్రామంలోని ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు శనివారం గ్రామానికి చెందిన ఖడ్గం యువజన సంఘం ఆధ్వర్యంలో పరీక్షలకు అవసరమైన పరీక్ష సామగ్రి అందజేశారు.

◆ **సమ్మె నోటీస్ అందజేత**

మనోహరాబాద్(తూప్రాన్): వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు చెల్లించాలని, తమ డిమాండ్లను నేరవేర్చాలని తమ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం సమ్మె నోటీస్‌ను మండల సెర్ప్ వీఓఏలు అందజేశారు.

◆ **హైదరాబాద్ తరలిన బీజేపీ శ్రేణులు**

మెదక్‌జోన్: పరీక్ష పేపర్ లీకేజీలకు నిరసనగా బీజేపీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేపట్టిన మహాధర్నాకు బీజేపీ శ్రేణులు తరలివెళ్లారు. శనివారం నాడు బీజేపీ ముఖ్య కార్యకర్తలు పలు వాహనాలపై ధర్నాకు తరలివెళ్లారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, నల్లాల విజయ్, ఎల్లం తదితరులు ఉన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన నిరుద్యోగ దీక్షకు చిన్నశంకరంపేట మండల బీజేపీ నాయకులు తరలివెళ్లారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు రాజు, దశరథం, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.

పల్లెలకు రవాణా వ్యవస్థను మెరుగుపర్చాం

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



తారురోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

రామాయంపేట(మెదక్): అన్ని గ్రామాలకు రవాణా వ్యవస్థను మెరుగుపర్చామని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దామరచెరువు గ్రామానికి మంజూరైన తారురోడ్డు పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. అలాగే మార్కెట్ కమిటీ కార్యాలయంలో సన్‌ఫ్లవర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మెదక్ నియోజకవర్గంలో గిరిజన తండాలకు తారురోడ్డు నిర్మాణానికి రూ. 58 కోట్లు, దామరచెరువు గ్రామానికి తారురోడ్డు నిర్మాణానికి రూ. 90 లక్షలు, దామరచెరువు తండాకు తారురోడ్డు నిర్మాణానికి రూ. 1.60 కోట్లు మంజూరయ్యాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆశాకుమారి, మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాదగిరి, రామాయంపేట, నిజాంపేట మండలాల బీఆర్‌ఎస్ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, దామరచెరువు సర్పంచ్ శివప్రసాదరావు, ఎంపీటీసీ శ్రీలత, ఉపసర్పంచ్ రమేశ్, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఇళ్ల పట్టాలకు రీ సర్వే



సర్వే నంబర్‌ను పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

మనోహరాబాద్(తూప్రాన్): గతంలో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ప్లాట్ల స్థలాన్ని కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం రెవెన్యూ అధికారులు రీ సర్వే చేశారు. మండలంలోని గౌతోజీగూడెం గ్రామానికి 2003లో అప్పటి ప్రభుత్వం సర్వే నంబర్ 457లో విస్తీర్ణం ఎకరా 23 గుంటల భూమిలో 74 మంది లబ్ధిదారులకు గృహనిర్మాణానికి 60 చదరపు గజాల ప్లాట్లను అందజేశారు. కాగా ఈ ప్లాట్లకు పోజిషన్ చూపించలేదు. దీంతో సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ రేణుకుమార్ కలెక్టర్ రాజార్షీషాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ భిక్షపతి, సర్వేయార్‌తో కలిసి ప్లాట్ల సర్టిఫికేట్స్‌లను పరిశీలించి, స్థలాన్ని సర్వే చేయించి రిపోర్ట్‌ను కలెక్టర్‌కు పంపించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆంజనేయులు, పెంటమ్మ, వెంకటేష్, నాయకులు సత్యనారాయణ, నర్సింలు, కృష్ణ, స్వామి, మహేశ్, ఆనంద్, తదితరులున్నారు.

సీతారాముల కల్యాణానికి రమ్మని ఆహ్వానం



ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందిస్తున్న దృశ్యం

మెదక్ మున్సిపాలిటీ: శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ కోదండ రామాలయంలో ఈనెల 30న జరిగే సీతారాముల కల్యాణోత్సవానికి హాజరుకావాలని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వానించారు. శనివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యేకి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయ అర్చకులు భాష్యం మధుసూదన్ చార్యులు, దేవాలయ కమిటీ అధ్యక్షుడు నరేందర్, సభ్యులు బద్రినాథ్, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన సదస్సు



డాక్టర్ల బృందాన్ని సన్మానిస్తున్న దృశ్యం

మెదక్ మున్సిపాలిటీ: మెదక్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యంగ్ స్టార్స్ ఫౌండేషన్ ట్రస్ట్ మెదక్ వీ ఫర్ వుమెన్ హైదరాబాద్ వారి సౌజన్యంతో సీపీఆర్‌పై అవగాహన కల్పించామని ప్రిన్సిపల్ గణపతి అన్నారు. ఈ సందర్భంగా గాంధీ హాస్పిటల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రతిభాలక్ష్మి, వారి బృందం డాక్టర్ అన్నపూర్ణ డాక్టర్ సంధ్య విద్యార్థులకు సీపీఆర్ ఎలా చేయాలో ప్రత్యక్ష శిక్షణను ఇచ్చారు. అనంతరం ప్రతిభాలక్ష్మి డాక్టర్ల బృందాన్ని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు సన్మానించారు. మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు శ్రీధర్ యాదవ్, మధుసూదన్ రావు, అశోక్ , అధ్యాపకులు పాల్గొన్నారు.

పంచాయతీ సమావేశ బహిష్కరణ



సమావేశాన్ని బహిష్కరించిన వార్డు సభ్యులు

రామాయంపేట(మెదక్): తమకు సర్పంచ్ ఎంతమాత్రం విలువ ఇవ్వడంలేదనే ఆరోపణతో నార్సింగి మండలం సంకాపూర్ గ్రామ పంచాయతీ సమావేశాన్ని శనివారం వార్డు సభ్యులు బహిష్కరించారు. పంచాయతీ సమావేశం ప్రారంభం కాగానే సభ్యులు వచ్చి రిజిష్టర్‌లో సంతకం చేశారు. అనంతరం సమావేశాన్ని బహిష్కరించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు వెంకట్, సిద్దాగౌడ్, పద్మ, రేఖ, లక్ష్మి, అనిల్‌గౌడ్, రాణమ్మ, సాయిలు మాట్లాడుతూ.. కనీస సమాచారంతో పాటు గౌరవించడం లేదని వాపోయారు. ఈవిషయమై సర్పంచ్ సుజాత శ్రీనివాస్‌ను సంప్రదించగా, తాను వార్డు సభ్యులకు తగిన గౌరవం ఇస్తున్నానని అన్నారు.

తాటిపల్లిలో కార్డన్ సెర్చ్



గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ జార్జి

రేగోడ్(మెదక్): మండలంలోని తాటిపల్లి గ్రామంలో శనివారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతీ ఇంటిని, పరిసరాలను పరిశీలించారు. సరైన ధ్రువ పత్రాలు లేని 25 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎస్‌ఐ సత్యనారాయణ, పెద్దశంకరంపేట ఎస్‌ఐ బాల్‌రాజ్, టేక్మాల్ ఎస్‌ఐ లింగం, ఏఎస్‌ఐలు మల్లయ్య, తుక్కయ్య, దేవీదాస్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



నర్సాపూర్: విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు



శివ్వంపేట(నర్సాపూర్): అంగన్‌వాడీ కేంద్రంలో ..



చిలప్‌చెడ్(నర్సాపూర్): గౌతాపూర్ అంగన్‌వాడీలో..



టేక్మాల్(మెదక్): సర్మోనికుంటతండాలో..



నర్సాపూర్ రూరల్: కాగజ్ మద్దూర్‌లో..



పాపన్నపేట(మెదక్): మండల కేంద్రంలో..

నర్సాపూర్: పోషక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం ఉంటామని సీడీపీఓ హేమభార్గవి అన్నారు. నర్సాపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పోషక ఆహారంపై అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. సీడీపీఓ హెమభార్గవి, సూపర్‌వైజర్లు సరళకుమారి, అనిత ఆధ్వర్యంలో టీచర్లు ఆయా పాఠశాలల విద్యార్థులకు చిరు ధాన్యాలు ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరించారు.

శివ్వంపేట(నర్సాపూర్): పోషకాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని అంగన్‌వాడీ టీచర్ కృష్ణవేణి, ఏఎన్‌ఎం రేణుక అన్నారు. శివ్వంపేటలోని అంగన్‌వాడీ మొదటి కేంద్రంలో చిరుధాన్యాలపై గర్భిణులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): పోషకాహారం భుజించడంతోనే ప్రతీ ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోషిమాత అన్నారు. శనివారం మండలంలోని చిట్కుల్ గ్రామంలోని కేజీబీవీ, గౌతాపూర్ అంగన్‌వాడీ కేంద్రం లో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, మహిళలు, విద్యార్థులతో పోషకాహారం భుజిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అంగన్‌వాడీ టీచర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు రక్తహీనత లేకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి అన్నారు. పోషణ పక్వాడ్ వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని సర్మోనికుంటతండాలో అవగాహన కల్పించారు. సర్పంచ్ రాజు, బంజారా సేవాలాల్ అధ్యక్షుడు రమేశ్ నాయక్, ఏఎస్‌ఎం భూదేవి, అంగన్‌వాడీ టీచర్స్ సంగీత, మారోని, రాజా రాణి, సరిత, దేవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నర్సాపూర్ రూరల్: మండలంలోని కాగజ్ మద్దూర్ నత్నాయపల్లి గ్రామాల్లో అంగన్‌వాడీ టీచర్లు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాగజ్ మద్దూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీశైలం అంగన్‌వాడీ టీచర్లు మంజుల, మహాలక్ష్మి, ప్రత్యూష, ప్రభావతి పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): మండలంలో అంగన్‌వాడీ టీచర్లు పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు లక్ష్మి, రాణి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.